ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, ఆగస్టు 25, 2008

12 వ శా. స. XIV స. వాల్యూం -- VII నంబరు -- 1

శక సంవత్సరము - 1930, భాద్రపదం - 3

**MONDAY, THE 25th AUGUST, 2008**

**12 L.A. XIV S. VOL-- VII No. - 1**

**3 - Bhadra, 1930 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాధ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి.వెంకట కృష్ణ |
| | | శ్రీ జి.ఎల్. నర్సింహారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( పదునాల్గవ సమావేశము ః మొదటిరోజు)
సోమవారము, ఆగస్టు **25, 2008**
సభ ఉ. గం. **11.00** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక

1. సంతాప ప్రతిపాదనలు
    1. ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభ్యులు శ్రీ  చనుమోలు వెంకటరావు గారి మృతిపట్ల
    2. ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభ్యులు శ్రీ ఎం . శిఖామణి గారి మృతిపట్ల

------------

## (సభ జాతీయ గీతాలాపనతో ప్రారంభమైనది)

### సంతాప ప్రతిపాదనలు

1. ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభ్యులు శ్రీ చనుమోలు వెంకటరావు గారి మృతిపట్ల
2. ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభ్యులు శ్రీ ఎం . శిఖామణి గారి మృతిపట్ల

**MR. SPEAKER : We will be taking up condolence motions. Both the condolence motions by the Hon'ble Chief Minister.**

DR. Y.S. RAJASEKHARA REDDY: Sir, I beg to move

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri M. Sikhamani, Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the Members of the bereaved family"

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Chanamolu Venkata Rao, Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the Members of the bereaved family"

MR. SPEAKER: Motions moved.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః అధ్యక్షా, గడచిన శాసనసభ సమావేశాల తరువాత మన రాష్ట్ర అసెంబ్లీలో సభ్యులుగా ఉన్న ఇద్దరు శాసనసభ్యులు శిఖామణిగారు, చనుమోలు వెంకటరావుగారు ఇద్దరూ పరమపదించడం జరిగింది. నాలుగు దశాబ్ధాల సుదీర్ఘ రాజకీయ నేపథ్యంలో శిఖామణిగారు అధిరోహించిన శిఖరాలు, ఎదుర్కొన్న ఆటుపోట్లు ఈ తరం రాజకీయ నాయకులకు పాఠ్య గ్రంధాలని చెప్పవచ్చును. దళిత, బలహీనవర్గాల అభ్యున్నతికి సంబంధించి బాగా కృషి చేసిన సేవాఘని శిఖామణి. రైతు కుటుంబంలో జన్మించి మట్టి వాసన తెలిసి మాణిక్యాలను పూయించి, ప్రజా జీవితంలో ప్రయాణించిన వ్యక్తి శిఖామణిగారు. సర్పంచ్‌గా ప్రారంభమైన తమ రాజకీయ జీవితంలో ఎన్నెన్నో ఉన్నత స్థానాలు అధిరోహించారు. జీవితాన్ని ప్రజాసేవకు అర్పణ చేశారు. అలుపెరుగని పోరాట యోధుడు శిఖామణిగారు. వారి మరణం నన్నూ, కాంగ్రెస్ శాసనసభా పక్షాన్ని బాగా విషాదానికి గురిచేసింది. ఆయన కుటుంబానికి, కొడుమూరు ప్రజానీకానికి నా సానుభూతి తెలుపుతున్నాను. 1964వ సంవత్సరంలో మునగలపాడు సర్పంచ్‌గా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి దాదాపు 20 సంవత్సరాలు ఏకగ్రీవంగా గ్రామ సర్పంచ్‌గా పని చేసి ఆ గ్రామాభివృద్ధికి బాగా కృషి చేసారు. కర్నూలు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటి అధ్యక్షులుగా పని చేసి రైతు సమస్యల పరిష్కారం కోసం బాగా కృ షి చేశారు. నీతి, నిజాయితీ, నైతిక విలువలకు కట్టుబడిన నేతగా శిఖామణి పేరు తెచ్చుకున్నారు. 1985,1994,1999,2004లో కర్నూలు జిల్లా కొడుమూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికయి నియోజకవర్గ అభివృద్ధికి బాగా కృషి చేశారు. సుదీర్ఘ ప్రజా జీవితంలో దళితులకు, వెనకబడిన వర్గాల అభ్యున్నతికి శిఖామణిగారు ఎనలేని సేవలు అందించారు. ప్రస్తుత రాష్ట్ర విధానసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటిలో సభ్యుడిగా కొనసాగుతూ 2008 జూలై 26న మరణించారు. ఆయన మరణంపట్ల నా తరఫున, సభ తరఫున ప్రగాఢమైన సానుభూతి తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్ధిస్తున్నాను.

2. శ్రీ చనుమోలు వెంకటరావు విద్యార్థి దశలోనే ఎన్నో ప్రజా పోరాటాలు, ఉద్యమాలు నడిపి మనందరికి స్ఫూర్తి ప్రదాతగా ఆదర్శప్రాయుడిగా తనదైన శైలిలో చెరగని ముద్ర వేశారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో స్థానిక ఎంఎల్ఏ.,గా చనుమోలుగారు అక్కడ ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇప్పటివరకూ 1967,1972,1978,1985,2004 సంవత్సరాలలో కృష్ణా జిల్లా మైలవరం నియోజకవర్గం నుండి 5 సార్లు ఎన్నికై శ్రీ వెంగళరావు, శ్రీ అంజయ్య, శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగారి మంత్రివర్గాలలో వ్యవసాయం, రహదారులు-భవనాలు, భారీ మధ్య తరహా నీటిపారుదల శాఖలకు మంత్రిగా పని చేశారు. మెట్ట ప్రాంతమయిన మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. నాగార్జునసాగర్ జలాలను కృష్ణా జిల్లా మెట్ట ప్రాంతాలకు తీసుకురావడానికి, మైలవరం నియోజకవర్గ పరిధిలో విజయవాడ థర్మల్ విద్యుత్ కేంద్రం, ఆంధ్రప్రదేశ్ హెల్త్ మిషనరీ సంస్థ, ఆంధ్రప్రదేశ్ హెవీ మిషనరీ సంస్థ, మైలవరంలో ఆర్ అండ్ బి సబ్ డివిజన్ ఏర్పాటు, ఇవన్నీ కూడా వారు చేసిన కృషి ఫలితాలలో చెప్పుకోదగినవి. కొండపల్లిలో ఐడిఏ., రాయల్పాడులోని రైల్వే వర్క్‌షాప్, ఇబ్రహీంపట్టణంలో విటిపిఎస్.,కి వారు కృషి చేశారు. మైలవరం జూనియర్ కాలేజ్, ఇబ్రహీంపట్టణం జాకీర్‌హుస్సేన్ కళాశాల ప్రారంభించడంతోబాటు, నియోజకవర్గంలో విద్యా వ్యాప్తికి బాగా కృషి చేశారు. ఆయన పార్టీలకు అతీతంగా వివాదరహితంగా పేరు తెచ్చుకున్నారు. ఇప్పటివరకూ వారు అదే విధమైన పద్ధతిలో వ్యవహరించారు. వెంకటరావు గారు 1957లో వెలగలేరు సర్పంచ్‌గా తరువాత మైలవరం సమితి అధ్యక్షులుగా పని చేశారు. వ్యవసాయ రంగంలో విశేషంగా అనుభవం ఉన్న వ్యక్తి చనుమోలుగారు. కోట్ల విజయభాస్కరరెడ్డి గారు 1989వ సంవత్సరంలో వారిని వ్యవసాయ అభివృద్ధి బోర్డ్ ఉపాధ్యక్షులుగా నియమించారు. 1932 ఫిబ్రవరి 19వ తేదీ నాడు కృష్ణా జిల్లా గొల్లపూడి గ్రామంలో శ్రీ ఫకీర్ నాయుడు, శ్రీమతి రామతులసమ్మలు వారికి జన్మని ఇచ్చారు. వెంకటరావుగారు బి.ఏ., వరకూ చదువుకున్నారు. రాజకీయ జీవితం యావత్తు రైతుల సేవకు అంకితం చేసి రైతు పక్షపాతిగా నీతి, నిజాయితీకి కట్టుబడిన నైతికత గల వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. 2008, జూలై 8వ తేదీన మరణించారు. నాయకుడిగా తన జీవన ప్రస్థానంలో ఎన్నెన్నో మైలురాళ్లను చవిచూసిన రాజకీయ మహనీయ వ్యక్తి చనుమోలు వెంకటరావుగారు. ప్రజా సమస్యలు ఎన్నింటినో ఆయన అధిగమించారు. మరణించిన తరువాత కూడా తననే స్మరించేలా అనుక్షణం ప్రజా సమస్యల కోసం నడిచిన వ్యక్తి వారు. కృష్ణా జిల్లా రాజకీయాల్లో పేరుగాంచిన వ్యక్తి ఆయన. ఆయన మృతికి నా తరఫున, కాంగ్రెస్ శాసనసభా పక్షం తరఫున ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను. వారు ఈ సభలో ఐదు సార్లు సభ్యులుగా ఉండి పరమపదించిన సమయంలో ఈ సభకు అందించిన అపారమైన సహాయానికి ఆయన పని తీరుకు గౌరవ వందనం తెలుపుతూ, ఆయన కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం): చనుమోలు వెంకటరావుగారు జూలై 8, 2008న మరణించారు. అందుకుగాను మేము అంతా చాలా విచారాన్ని వ్యక్తపరుస్తున్నాము. ఆయన జీవితాన్ని ఒకసారి చూస్తే, 1932లోఫిబ్రవరి 10న కృష్ణా జిల్లా గొల్లపూడిలో జన్మించారు. వారికి రాజకీయాలలో సుదీర్ఘ అనుభవం ఉంది. మొట్టమొదటిసారిగా 1957లో గ్రామ సర్పంచ్‌గా రాజకీయ రంగ ప్రవేశం చేశారు. ఆయన కాకాని వెంకటరత్నంగారి శిష్యులుగా రాజకీయ రంగంలోకి వచ్చారు. 1967,1972,1978,1985,2004లో ఐదు సార్లు ఎంఎల్ఏ.,గా మైలవరం నియోజకవర్గం నుండి గెలవడమే కాకుండా, ఎక్కువగా రైతుల కోసం పని చేశారు. చాలా పెద్ద మనిషిగా అజాతశత్రువుగా వారి రాజకీయ జీవితం గడిచింది. జలగం వెంకటరావుగారు, అంజయ్య గారు, కోట్ల విజయభాస్కరరెడ్డిగారు, చెన్నారెడ్డిగార్ల క్యాబినెట్‌లో ఆయన మంత్రిగా పని చేయడం

జరిగింది. షుమారు 50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన వ్యక్తి చనుమోలు వెంకటరావుగారు. వ్యవసాయం, నీటిపారుదల, రోడ్లు మరియు భవనాల శాఖామాత్యులుగా పని చేశారు. గ్రామీణాభివృద్ధికి ఎక్కువ శ్రద్ధ చూపించారు.

**ఉ.11.10**

ఆ రకంగా అనేక కార్యక్రమాలు చేసి అనేకమంది ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న వ్యక్తి. ప్రజా సమస్యలు పరిష్కరించటంలో, క్రిష్ణా జిల్లా అభివృద్ధిలో ఆయన చూపిన చొరవ ప్రజా ప్రతినిధులందరికీ ఆదర్శం. ఆయనను ప్రజలు కూడా చిరస్థాయిగా గుర్తు పెట్టుకుంటారు. అలాంటి వ్యక్తి గత సమావేశాలలో ఈ సభలో వుండి ఈ సారి లేకపోవటం చాలా బాధ కలుగుతుంది. ఏది యేమైనా విధిని ఎవరము కాదనలేము. ఆ విధంగా ఆయన మరణం పట్ల నా ప్రగాఢ సంతాపాన్నితెలియజేసుకుంటూ, ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. అదేమాదిరిగా ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. మొన్న జరిగిన శాసనసభ సమావేశాలలో ఈ ఇద్దరు సభలో వుండి ఈ సమావేశాల నాటికి లేకుండా పోవటం చాలా బాధేస్తుంది.

రెండవ వ్యక్తి శిఖామణి గారు. బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన వ్యక్తి శిఖామణిగారు. కొంత కాలంగా మూత్రపిండాల వ్యాధితో బాధ పడుతూ శిఖామణి గారు జూలై26వ తేదీ, 2008 నాడు హైదరాబాదులోని నిమ్స్‌లో చనిపోవడం జరిగింది. ఆయన మృతి బడుగు,బలహీన వర్గాలకు తీరని లోటు. ఆయన కర్నూలు రూరల్‌మండలంలోని మునగాలపాడు గ్రామంలో 1941లో జన్మించారు. 20 సంవత్సరాలు మునగాలపాడు గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై గ్రామాభివృద్ధికి విశేషంగా పాటుపడ్డారు. కర్నూలు మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్‌గా ఆయన పని చేశారు. 1978, మరియు 1983 లో పోటీ చేసినప్పటికీ గెలవలేదు. 1985లో మొదటిసారిగా తెలుగుదేశం పార్టీతరఫున గెలవడం జరిగింది. తరువాత 1993,1999,2004 ఎన్నికల్లో గెలవడం జరిగింది. ఆవిధంగా ఆయన ఎనలేని సేవల్ని కోడుమూరు నియోజకవర్గంలోని ప్రజలకు అందించారు. అలాంటి వ్యక్తి చనిపోవడం చాలా బాధేస్తుంది. ఆయన మరణం పట్ల నా ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు నా సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ (కమలాపురం) : అధ్యక్షా, చనుమోలు వెంకట్‌రావు గారి మరణం నిజంగా మమ్మల్ని బాధించింది. వారితో పది రోజులపాటు నార్త్ ఈస్టన్ స్టేట్స్‌లో తిరుగుతున్నప్పుడు వారి అనుభవాలు చెబుతున్నప్పుడు నిజంగా ఎంతో గొప్పవారన్న విషయం స్ఫురణకు వచ్చింది. వారు దాదాపు 47 సంవత్సరాల పాటు ఒక గొప్పరాజకీయ నాయకునిగా పని చేశారు. 1932లో వారు క్రిష్ణా జిల్లాలోని వెలగలేరులో జన్మించారు. విద్యార్థి ఉద్యమాలు నడపడమే కాకుండా గ్రామ సర్పంచ్‌గా పని చేసి దాదాపు నలుగురు ముఖ్యమంత్రుల ఆధ్వర్యంలో మంత్రిగా పని చేసిన అనుభవం వుంది. వారు మృదు భాషి చాలా అనుభవజ్ఞులు. వ్యవసాయం మీద వారు డిబేట్స్ చేసిన సందర్భాలలో ఎంతో అనుభవం వుందన్న భావన కలిగేది. నీతికి, నిజాయితీకి మారుపేరుగా వున్నవారు. వారి మరణం పట్ల మా పార్టీ నుంచి వారికి, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతినీ ప్రకటిస్తున్నాను. శిఖామణి గారు కూడా నాలుగు దశాబ్దాల పాటు రాజకీయ అనుభవం గడించిన ఒక బడుగు, బలహీన వర్గాల గొప్ప నాయకుడు. వారు 20 సంవత్సరాలు ఏకగ్రీవంగా సర్పంచ్‌గా, దాదాపు 20 సంవత్సరాలు ఎమ్మెల్యేగా వివిధ పార్టీల నుండి కొనసాగడం జరిగింది.

వారు ఉన్నన్ని రోజులూ దాదాపు బడుగు,  బలహీన వర్గాల కోసం అనేక విధాలుగా కృషి చేసిన గొప్ప వ్యక్తి. వారి మరణం పట్ల మా పార్టీ నుంచి ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు  ప్రగాఢ సానుభూతినీ తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్): గౌరవ సభా నాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాలను మా పార్టీ నుంచి పూర్తిగా సమర్థిస్తున్నాను.  వాటికి సంబంధించి మాట్లాడాల్సివస్తే  ప్రత్యేకంగా శిఖామణి గారు నిజంగా పేరులో శిఖామణి వున్నట్లే  స్వరూపంలో కూడా శిఖామణి లాంటి మనిషి.  పోయిన  టర్మ్‌లో వారితో మొదలైన చనువు  చాలా ఎక్కువ అయ్యింది.   కూర్చోవడానికి వీలుండీ కూర్చోలేని కొంత మంది మిత్రుల కంటే  కూర్చోవడానికి వీలు కాని పరిస్థితుల్లో కూడా ఆయన  దళిత, పేద వర్గాలకు సంబంధించిన విషయాలపై జరిగే చర్చల మీద ఎంతో ఆసక్తికరంగా  కూర్చొని వినేవాడు.  ముఖ్యంగా  దళిత, పేద వర్గాల అభివృద్ధి, సంక్షేమం విషయాలకు సంబంధించిన నోడల్ ఏజన్సీ విషయంలో  అన్నీ ఒకే దగ్గర  పూలప్ చేసే అంశంపై మేం  చేసిన  సామాజిక  ఉద్యమాల గురించి తెలుసుకోవడానికి మేం అటుగా వెళ్తున్నప్పుడు పిలిచి అడిగేవాడు.  అలాంటి సామాజిక  ఉద్యమాలు  దళిత, పేద వర్గాల వారికి  చాలా ఉపయోగకరంగా వుంటాయని, అలాంటి  ఉద్యమాలు  మీ లాంటి వారు చేపడితేనే , మీలాంటి వారు వెంటపడితేనే ప్రభుత్వాలు దళితులకు అంతో ఇంతో  అదనంగా పని చేయడానికి వీలుంటుందని చెప్పేవాడు.  ఒక గ్రామానికి  20 సంవత్సరాలు సర్పంచ్‌గా వుండడమనేది  ఏ కొద్దిమంది పెత్తందారులకు మాత్రమే సాధ్యమవుతుంది.  దళిత వర్గాల్లో పుట్టినా ఆ గ్రామానికి, ఆ ప్రాంతానికి సంబంధించి 20 సంవత్సరాలు గ్రామ సర్పంచ్‌గా  రాజకీయాలకు అతీతంగా  ఆయనను  వుంచడం, కొనసాగించడం  అనేది  ఆ వ్యక్తి యొక్క  గొప్పతనాన్ని సూచిస్తుంది. ప్రభుత్వం బడుగు, బలహీన  వర్గాల అభ్యున్నతి కోసం ఏర్పాటు చేసిన నోడల్ ఏజన్సీ కి కావలసిన నిధులన్నీ ఒకే దగ్గర పూలప్ చేసే విషయంలో ప్రత్యేకంగా చర్చిస్తుండేవాడు.  ఆరకంగా ఇవ్వడం వల్ల దళితుల అభ్యున్నతి విషయంలో ప్రభుత్వం  చొరవ తీసుకోవాలని కోరేవాడు.  పోయిన సారి సమావేశాలలో  ఎమ్మెల్యేగా మన మధ్య వున్న ఆయన  ఈసమావేశాలలో వుండకుండా పోతాడని ఎప్పుడూ  ఊహించలేదు.  ఇది అత్యంత బాధాకరం. సిపిఎం శాసన సభా పక్షం నుంచి మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నాను. వారికి నిజమైన నివాళి ఇవ్వాలనుకుంటే నోడల్ ఏజన్సీల వ్యవస్థ ప్రస్తుతం  నామ మాత్రంగా వుంది కాబట్టి దానికి ఇయర్‌మార్క్ చేసిన విధంగా  నిధులను, సెకండ్, థర్డ్ క్వార్టర్ డబ్బులను విడుదల చేసి ఖర్చు చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళి కాగలదని ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

చనుమోలు వెంకట్ రావ్ గారు పోయిన సమావేశాలలో మన మధ్య వుండి, ఈ స మావేశాలలో మన మధ్య లేని పరిస్థితి రావడం అత్యంత బాధాకరం. వారు ఏడు సార్లు  పోటీ చేసి ఐదు సార్లు  ఎమ్మెల్యేగా  ఎన్నికైన పరిస్థితి  వుంది.   ఆన  అజాత  శత్రువుగా  వుండడం  గొప్ప  విశేషమే.   ఎందుకంటేరాజకీయాల్లోకి అడుగుపెడుతూనే శత్రువులు చేరడం సాధారణంగా జరిగేదే. అయినా సరే ఆయన స్వాతంత్ర్య స్ఫూర్తితో రైతాంగానికి, ఇతర ప్రజలకు  సేవ చేస్తూ అజాత శత్రువుగా కొనసాగారు.  అలాంటి దేశభక్తియుక్తమైన వ్యక్తి ఈనాడు ప్రజల్లో లేకుండాపోవడం అత్యంత విచారకరమైన పరిస్థితిగా నేను భావిస్తున్నాను.  క్రిష్ణా జిల్లా అభివృద్ధికి తన శక్తికి మించి ప్రయత్నం చేసిన  నాయకునిగా ఈ రోజున వారికి నివాళి అర్పిస్తూ  వారి  మృతికి మా సిపిఎం శాసన సభా పక్షం ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ నాకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, ఇద్దరు సీనియర్ శాసనసభ్యులను కోల్పోయిన మనం ఈ సభ ద్వారా ఆ సభ్యులకు సంతాపం తెలుపుకుంటున్నాము. సభా నాయకులు, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానానికి సంబంధించి పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ప్రధానంగా నా కంటే ముందు మాట్లాడిన వివిధ రాజకీయ పక్షాల వారు వివరించినట్లుగా దళిత కుటుంబంలో పుట్టి సర్పంచ్‌గా, శా సనసభ్యునిగా సుదీర్ఘకాలం అ,టే దాదాపు 45 సంవత్సరాలపాటు ప్రజా ప్రతినిధిగా వుండడం ఈనాడు మనందరం హర్షించదగిన విషయంగా నేను భావిస్తున్నాను.

ఉ. 11.20

అంటే ఆయనకు ప్రజలలో వుండే అభిమానం, అండదండలు, ఆయన తీసుకున్న చొరవ, చేసిన ప్రజాసేవ – ఇవన్నీ కూడా ఆయనను నిలబెట్టాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. శిఖామణి గారు సీనియర్ శాసనసభ్యులుగా ఇక్కడ వున్నపుడు, అనేక సందర్భాలలో ఆయనను కలిసి మాట్లాడినపుడు, చాలా సౌమ్యంగా – ఉన్నటువంటి సమస్యల మీద, దళితులు సమస్యలు గానీ, బడుగు బలహీన వర్గాల సమస్యలు వచ్చినప్పుడు గానీ సానుకూలంగా స్పందించే మనస్తత్వం వుండే నాయకుడు నేడు ఈ సభలో లేకపోవడం పట్ల బాధను వ్యక్తం చేస్తూ, వారి మృతి పట్ల సిపిఐ పార్టీ తరపున సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను.

అలాగే మరొక సీనియర్ శాసనసభ్యులు శ్రీ చనుమోలు వెంకట్రావుగారు – కృష్ణా జిల్లా, మైలవరం నియోజకవర్గం నుంచి ఐదు సార్లు ఎన్నిక కావడం జరిగింది. వారు కూడా సర్పంచ్ స్థాయి నుంచి, విద్యార్థి దశ నుంచి, వారి కుటుంబం స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబం కాబట్టి, వారి తండ్రిగారి అడుగుజాడల్లోనే వారు కూడా ప్రజాసేవకే అంకితమై, అనునిత్యమూ ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో సఫలీకృతమైన విషయాన్ని నేను ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వారు శాసనసభ్యులుగా, వివిధ శాఖలను నిర్వహించిన మంత్రిగా, కృష్ణా జిల్లా అభివృద్ధిలో తనకంటూ ఒక పాత్రను పోషించిన వ్యక్తిగా, అన్ని వర్గాలను సమన్వయపరుచుకుని , ఎవరితోనూ వైరుధ్యం లేకుండా ఆయన వ్యవహరించిన తీరుతెన్నులను మనమంతా కుడా పరిశీలించవలసిన అవసరం వుంది. ఇద్దరు సీనియర్ శాసనసభ్యులను మనం కోల్పోయాం . చనుమోలు వెంకట్రావుగారు ఇక్కడ సీనియర్ శాసనసభ్యులుగా వున్నపుడు, మేము ఆయనకు కనిపించినప్పుడు చాలా సాదరంగా, గౌరవంగా మాట్లాడి పలకరించేటటువంటి మనస్తత్వం కలిగిన వ్యక్తి . వారు లేని లోటు ఉంటుంది. వారి మృతి పట్ల సిపిఐ పార్టీ తరపున సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

جناب سید احمد پاشاہ قادری: جناب اسپیکر صاحب! ہاؤز کے دو اراکین اسمبلی کی اموات پر چیف منسٹر صاحب نے جو تعزیت پیش کی ہے، ایم۔آئی۔ایم۔ کی طرف سے ہم اس کی تائید کرتے ہیں۔ چمولو وینکٹ راؤ صاحب کے انتقال پر، وہ چار مرتبہ اسمبلی کے لئے منتخب ہوئے، اور تعلیمی میدان میں بھی ان کی خدمات رہی ہیں، ان کے انتقال پر ان کے افرادِ خاندان سے میں ہمدردی کا اظہار کرتا ہوں۔ اور سکھامنی صاحب، جو پانچ مرتبہ ہاؤز کے لئے منتخب ہوئے تھے، ایک پسماندہ طبقہ سے ان کا تعلق رہا ہے، وہ یقیناً پسماندہ طبقہ کی آواز بن کر اور دیگر مسائل پر ہمیشہ سرگرم رہے، ان کی بھی موت پر ان کے افرادِ خاندان سے میں ہمدردی کا اظہار کرتا ہوں۔ شکریہ۔

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఈనాడు ఇద్దరు సౌమ్యులు, వివాదరహితులు - శ్రీ చనుమోలు వెంకట్రావుగారు, అలాగే శ్రీ శిఖామణిగారు సభలో లేకపోవడం చాలా బాధాకరమైన విషయం . శ్రీ చనుమోలు వెంకట్రావుగారు సుదీర్ఘకాలంగా శాసనసభ్యులుగా ఉన్నారు. చాలామంది ముఖ్యమంత్రుల దగ్గర మంత్రిగా, మేజర్ ఇరిగేషన్, ఆర్ అండ్ బి, వ్యవసాయం వంటి శాఖలను ఆయన సమర్థవంతంగా నిర్వహించారు. నాకు గత 30 సంవత్సరాలుగా పరిచయం వున్న వ్యక్తి, ఏనాడు కూడా ఎటువంటి వివాదంలో ఆయన ఇన్వాల్వ్ కాకపోవడం చాలా గొప్ప విషయం . అకస్మాత్తుగా వారు ఇటీవల కాలంలో మృతి చెందడం చాలా బాధాకరమైన విషయం . పార్టీలకు అతీతంగా వ్యవహరించిన అటువంటి గొప్ప వ్యక్తులు, వారి జీవితం ఈ సొసైటీకి ఎంతో అవసరం . వారి యొక్క ఆలోచనలు, వారి యొక్క కార్యక్రమాలు, వారి విధివిధానాలు మనకు ఎంతో ఉపయోగపడవలసిన తరుణంలో వారు అనుకోకుండా పోవడం చాలా దురదృష్టకరమైన విషయం .

అలాగే శిఖామణిగారు నాలుగు పర్యాయాలు శాసనసభ్యులుగా వున్నారు . వారు కూడా సౌమ్యులుగా వుంటూ, non-controversial గా వ్యవహరించారు. యస్సీ కులంలో పుట్టినప్పటికీ, ఒక గణనీయమైన పాప్యులారిటీని సంపాదించుకున్నారు. వివాదరహితుడిగా, వారి నియోజకవర్గంలో, వారి జిల్లాలో ఎంతో గొప్ప పేరు సంపాదించుకున్న వ్యక్తి శిఖామణిగారు. అటువంటి ఇద్దరు వ్యక్తులు ఈరోజు లేకపోవడం చాలా బాధాకరమైన విషయం . కేవలం కాంగ్రెస్ పార్టీకే కాదు, ఆయా జిల్లాలలో, ఆయా ప్రజానీకానికి ఇది తీరని లోటుగా నేను భావిస్తున్నాను. వారిద్దరితో నాకు వ్యక్తి గతంగా చాలా చక్కటి సంబంధాలు, పరిచయాలు వుండేవి గనుక నేను కూడా వారి మృతి పట్ల నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ రెండు తీర్మానాలకు నా మద్దతు తెలుపుతూ, భగవంతుడు వారి ఆత్మలకు శాంతి చేకూర్చడంతోబాటు, వారి కుటుంబాలకు స్థైర్యాన్ని, ధైర్యాన్ని ఇచ్చి, ఈ కష్టాన్ని వారు అధిగమించేలా ఆశీస్సులు ఇవ్వాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇద్దరు సీనియర్ శాసనసభ్యుల మృతి పట్ల ప్రవేశపెట్టిన రెండు తీర్మానాలను నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. కృష్ణా జిల్లా, మైలవరం శాసనసభ్యులు శ్రీ చనుమోలు వెంకట్రావుగారు, అదే విధంగా కర్నూలు జిల్లా కోడుమూడు శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ శిఖామణిగారు - తమ రాజకీయ జీవితంలో, ప్రజల మధ్యలో ఉంటూ ఒక గౌరవప్రదమైన నాయకత్వంతో, నైతిక విలువల కోసం పని చేసిన ఆ ఇద్దరు సీనియర్ శాసనసభ్యులు 12 వ శాసనసభ టెర్మ్ మధ్యలోనే మనకు దూరం కావడంపట్ల ఒక నూతన శాసనసభ్యునిగా నేను బాధను వ్యక్తం చేస్తున్నాను.

శిఖామణిగారు ఐదుసార్లు శాసనసభ్యులుగా, 25 సంవత్సరాలపాటు సర్పంచుగా, ఒక పేద బడుగు బలహీన వర్గాల నుంచి వచ్చిన వ్యక్తి, కర్నూలు లాంటి జిల్లాలో పని చేశారంటే, మనమందరమూ కూడా, ఇప్పుడున్నటువంటి నవతరం, యువతరం, నూతనంగా రాజకీయాల్లోకి వస్తున్న వ్యక్తులు, వారి జీవితాల నుంచి, వారిలో వున్న ఆదర్శాలను నేర్చుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఆ రకంగా పని చేయవలసిన అవసరం వుందని నేను కోరుతున్నాను.

పెద్దలు చనుమోలు వెంకట్రావుగారిని కలిసినప్పుడు, ఆప్యాయంగా మాట్లాడుతూ భుజం మీద చెయ్యి వేసి ఆశీర్వదించిన వ్యక్తి ఆయన . ఒక పెద్ద కుటుంబం నుంచి వచ్చినప్పటికీ, స్వాతంత్ర్య

సమరయోధుల కుటుంబం నుంచి వచ్చినప్పటికీ, ఆయన ప్రజాసంక్షేమం కోసం పని చేస్తూ, అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని ముందుకు వెళ్లారు. వారిలో వున్న మంచిని నిజంగా నేర్చుకోవలసిన అవసరం వుందని భావిస్తున్నాను. ఈరోజు రాజకీయాలలో వున్న వ్యక్తుల గురించి ఏరకంగా ప్రజలు ఆలోచిస్తున్నారనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు పోవాలి. ఈరోజు అనేక కొత్త రాజకీయ పార్టీలు వస్తున్నాయి, రాజకీయాలలోకి రావడానికి నేడు యువకులు ఉబలాటపడుతున్నారు. వీళ్లందరూ కూడా చనుమోలు వెంకట్రావుగారు, శిఖామణిగారు లాంటి మహనీయులు చూపించిన బాటలో పయనిస్తూ, వారి నైతిక విలువలను ఆదర్శంగా తీసుకుని పని చేయవలసిన అవసరం వుందని కోరుకుంటున్నాను. వారి మృతికి భారతీయ జనతా పార్టీ తరపున ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను. వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మలకు శాంతి చేకూర్చాలని, ఈ విషాదకరమైన బాధను తట్టుకునే శక్తిని వారి కుటుంబ సభ్యులకు ఇవ్వాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటూ, ఈ రెండు తీర్మాలను నేను పూర్తిగా బలపరుసూ సెలవు తీసుకుంటున్నాను.
ఉ.11.30

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, పెద్దలు చనుమోలు వెంకట్రావుగారు ఐదుసార్లు, పెద్దలు శిఖామణిగారు నాలుగుసార్లు శాసనసభకు ఎమ్ఎల్ఎలుగా ఎన్నికయ్యారు. వారిద్దరూ సర్పంచులుగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. సుధీర్ఘ కాలంగా స్థానికసంస్థలలో పనిచేసి అపారమైన అనుభవంతో అసెంబ్లీలో అడుగుపెట్టిన వారు. చనుమోలు వెంకట్రావుగారు 50 సంవత్సరాలు, శిఖామణిగారు 43 సంవత్సరాలు రాజకీయ రంగంలో ఉంటూ అనాటి తరానికి, మధ్య తరానికి, కొత్త తరానికి వారధులుగా ఉంటూ వచ్చారు. అన్ని దశాబ్ధాలు రాజకీయాలలో నిలదొక్కుకోవడం సామాన్య విషయం కాదని మనం అనుభవం రీత్యా చూస్తూనే ఉన్నాము. ఇప్పుడున్నటువంటి అనేకమైన ఆటుపోట్లను మనం చూస్తూనే ఉన్నాము. వీరిద్దరూ రైతుల పట్ల బాగా అవగాహన కలిగిన వారు. చనుమోలు వెంకట్రావుగారు వ్యవసాయానికి సంబంధించి అనేక సలహాలు, సూచనలు ఇచ్చే వారు. గౌరవ ముఖ్యమంత్రిగారు కొత్తగా వెటర్నరీ యూనివర్సిటీ, హార్టీ కల్చర్ యూనివర్సిటీలు తీసుకురావలని ఆలోచన చేసినప్పుడు అది ఆంధ్రప్రాంతంలో రావాలని స్వాగతించి, అది ఏ విధంగా రూపొందించాలో వారు చెప్పడం జరిగింది. వ్యవసాయంలో, వ్యవసాయ రంగంలో జరుగుతున్న పరిణామాలు, మైలవరంలో సాగునీటి పట్ల చేసిన కృషిని వారు ఎప్పుడూ చెప్పేవారు. మైలవరం అనేది ఒకప్పుడు ఎడారి ప్రాంతం కాకపోయినా ఈ రోజు దానిని ఆయన సస్యశ్యామలంగా చేశారు. ఆనాడు వారి అంతిమ కార్యక్రమానికి నేను కూడా వెళ్లడం జరిగింది. అప్పుడు ఆ ప్రాంతాన్ని నేను కూడా చూడడం జరిగింది. వారు ఆ ప్రాంతంలో ప్రతి అంగుళానికి నీరు అందించారు. వారు మేజర్ ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు వ్యవసాయంలో పెను మార్పులు తెచ్చారు. ఆయన చాలా దేశాలు తిరిగారు. ఆనాడు కాని ఈనాడు కాని ప్రభుత్వాన్ని ప్రత్యక్షంగా , పరోక్షంగా సమర్థిస్తున్న పెద్దలు. అతని అంతిమ యాత్ర ఇంటి నుండి ఆ స్థలానికి చేరడానికి నాలుగు గంటలు పట్టింది. అక్కడ పార్టిసిపేట్ చేసిన వారి సంఖ్య చూస్తే వారికి ఉన్న ప్రజాభిమానం తెలుస్తుంది. 50 సంవత్సరాలుగా అభిమానం కలిగిన నాయకుడు పోయినందుకు ప్రజలలో బాధ కనిపిస్తుంది.

శిఖామణిగారు దళిత కుటుంబం నుండి వచ్చారు. ఇన్ని దశాబ్దాలు నిలదొక్కుకొని అనేకమైన రాజకీయ వత్తిళ్లలో అతను అనుకున్నది సాధిస్తూ మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా ఉన్నారు. ఎమ్ఎల్ఏగా మోకాళ్ల నొప్పులతో అసెంబ్లీకి రావడానికి అటువైపు ఒకరు, ఇటు వైపు ఒకరు అతనికి సహకరించి తీసుకువచ్చేవారు. వారు ప్రజా సమస్యల పట్ల, వారి జిల్లా గురించి ఎప్పటికప్పుడు చెప్పేవారు. మమ్ములను పిలిపించుకొని

రిప్రజంటేషన్సు ఇచ్చి ఇది పరిష్కారం చేయాలని కోరేవారు. అటువంటి వారు మాలాంటి యువతకు ఆదర్శం . ఒక్కొక్కరిలో కొన్ని మంచి లక్షణాలుంటాయి. అటువంటి మంచిని అనలైజ్ చేయాలి.

ఈ విధంగా వారి ఇద్దరికి శ్రద్ధాంజలి తీర్మానం చేయడం చాలా బాధాకరం . గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆమోదిస్తూ వారి ఆత్మలకు శాంతి కలగాలని , వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాలను బలపరుస్తున్నాను. చనుమోలు వెంకట్రావుగారు ఐదుసార్లు శాసనసభ్యులుగా ఉంటే నాలుగుసార్లు నాతో పనిచేశారు. వయస్సులో నాకంటే సుమారు పదిహేను సంవత్సరాలు చిన్న. మొన్న ఒకసారి మాట్లాడుతూ ఆరోగ్యం బాగుందా అని అడిగాను. అప్పుడు కాస్త లావు అవుతున్నారు జాగ్రత్త సుమా అని హెచ్చరిక చేసే అవకాశం నాకు కలిగింది.

శిఖామణిగారు రాత్రింబవళ్లు ప్రజల గురించి, బడుగు బలహీన వర్గాల గురించి ఆలోచించేవారు. వారి లోటును తీర్చే శక్తి మనకు లేదు. లోటు భరించడం, అర్థం చేసుకోవడం, సహించుకోవడం మనకు వారి కుటుంబానికి మిగిలిన బాధ . వారిద్దరూ శాసనసభ్యులు నడచిన నడవడిక, ప్రవర్తించిన తీరు, ప్రజల పట్ల ప్రజా సమస్యల పట్ల స్పందించే తీరు శాసనసభ చరిత్రలోనే అందరికీ ఆదర్శం . వారు అటువంటి ఆదర్శమూర్తులు. శాసనసభలో చక్కని సాంప్రదాయాన్ని నెలకొల్పినవారు, ఈ రోజు మనకు లేకపోవడం దురదృష్టకరం . వారిద్దరికి నా ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు నా సానుభూతిని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. మారెప్పః అధ్యక్షా, చనుమోలు వెంకట్రావుగారు, శిఖామణిగారు సుధీర్ఘ అనుభవం కలిగిన శాసనసభ్యులు . వారు లేని లోటు తీరనిది. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని సమర్థిస్తూ, ఆహ్వానిస్తున్నాను. వారిద్దరూ సర్పంచ్‌లుగా జీవితాన్ని మొదలు పెట్టారు. సుధీర్ఘమైన సేవలు చేశారు. పోరాట పటిమతో, ప్రజాస్వామ్య బద్ధంగా, రాజ్యాంగ రీతిగా పొందుపరచిన వాటి కోసం పోరాటాలు చేసిన వ్యక్తులు. వారు వ్యక్తులు కాదు శక్తులు. నమస్కారానికి, సంస్కారానికి, సంస్కృతికి సభ్యతకు చిహ్నంగా ఉండే వ్యక్తులు. వారు లేని లోటు తీరని లోటు. మా కర్నూలు జిల్లాలోని వ్యక్తి, మంచి ఆలోచనాపరులు, ఆలోచన రేకెత్తించిన వారు. సమస్యను ఒక సభ్యతతో పరిష్కరించుకోవాలనే అవగాహనతో ఆలోచించాలని నాకు నేర్పే వారు. నాకు తండ్రి సమానులు . ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీకి వన్నె తెచ్చే వ్యక్తి. శిఖామణిగారు తుది శ్వాసవరకు ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తూ ఉండే వ్యక్తి. మీటింగులో ఏ సమస్యను అయినా క రాఖండిగా చెప్పే వ్యక్తి. ప్రజల సమస్యల కోసం నేను పోరాడే వ్యక్తిని, మీ యొక్క విధి విధానాలను మార్చుకోమని, అగౌరవపరిచే విధానం నాది కాదని చెప్పే వ్యక్తి. వారి తుది శ్వాస వరకు తన నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఆయన 2.7.1941లో జన్మించారు. ఎస్‌ఎస్‌ఎల్‌సి పాస్ అయ్యారు. మంచి ఫుట్‌బాల్ ప్లేయర్.

ఉ.11.40

వారు తుది శ్వాస వరకూ కూడా పార్టీలో ఉన్నారు. వారు 21.7.08న కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం తీసుకున్నారు. 22.7.08 మంగళ వారం నియోజక వర్గం ప్రజలను చూడాలనే ఉద్దేశ్యంతో అంత అనారోగ్యానికి గురి అయినప్పటికీ నియోజక వర్గం నలుమూలలా చుట్టి వచ్చారు. 23వ తేదీన ముఖ్యమంత్రి గారిని కలిసి వచ్చారు. 24.7.08న గురువారం నాడు నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటించారు. 25వ తేదీన తన తల్లిదండ్రుల సమాధులకు మొక్కి, జనాలకు మొక్కి శుక్రవారం బయలుదేరారు. 26.7.08న 5 గంటల 10 నిమిషాలకు తుది శ్వాసను వదిలారు. ఆయన అంత్యక్రియలకు కబురంపక పోయినప్పటికీ కూడా వేలాది మంది వచ్చారు. పేద, బడుగు, బలహీన వర్గాలకోసం కష్టపడి పనిచేసే వ్యక్తి. 76 సంవత్సరాల వయసు నిండినప్పటికీ ప్రజలతో మమేకమై జీవించినటువంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం మా జిల్లా ప్రజలకు, దళితులైన యస్సి,యస్టి, బిసి, మైనారిటీలకు అయితేనేమి, ఆయనను నమ్ముకున్న ప్రజలకు అయితేనేమి తీరని లోటు అని తెలియజేస్తున్నాను. 1964వ సంవత్సరంలో మునగలపాడు సర్పంచిగా 20 సంవత్సరముల పాటు పని చేశారు. ఏకగ్రీవంగా మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా పని చేశారు. రైతుల సమస్యలపై ఎప్పుడూ అవగాహన కలిగిన వ్యక్తి. 1985లో, 1994లో, 1999లో, 2004వ సంవత్సరంలో కోడుమూరు నియోజక వర్గంలో ఎంతమంది వున్నా తన ఉనికిని చాటుకున్నారు. ఏ పార్టీలో వున్నా ఆ పార్టీకి వన్నె తెచ్చారు. నమస్కారానికి, సంస్కారానికి, సంస్కృతికి సభ్యతగా వుండే వ్యక్తులు. అదే విధంగా ఆయనకు ఒక తీరని కోర్కె వుండేది. ప్రజా సమస్యల పట్ల ఎప్పుడూ అవగాహన వుండేది. సాగునీటి సమస్య అయితేనేమి, రోడ్లు అయితేనేమి, ఎత్తిపోతల పథకాలు అయితేనేమి నేను మంత్రిగా వున్నప్పుడు, ఎత్తిపోతల శాఖలో వున్నప్పుడు నా ద్వారా కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి నూరు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అది ప్రభుత్వ పరిధిలో వుంది. దానికి నామకరణం చేయాలని కూడా, ఆయన పేరు మీద వుండాలనే ఉద్దేశ్యంతో ప్రజలు కోరుకున్నారు. ముఖ్యమంత్రి గారు కూడా ఆయన కుటుంబ సభ్యులను కలిశారు. ఆయన పేరుమీద కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి శిఖామణి ఎత్తిపోతల పథకం అని నామకరణం చేసినట్లయితే దళితులను గౌరవించినట్లవుతుంది. అదే విధంగా ఆయన ఆశలకు అనుగుణంగా ఆయన ఎన్నుకున్న పనులను పూర్తి చేస్తే ఆయన ఆత్మకు శాంతి కలుగుతుందని తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. అదే విధంగా చనుమోలు వెంకట్రావు గారు 50 సంవత్సరములు రాజకీయ జీవితంలో వుంటూ సర్పంచిగా, తరువాత 5 పర్యాయాలు యంయల్ఏగా, మంత్రిగా వుంటూ ఎన్నో పనులు చేశారు. తన నియోజక వర్గంలో థర్మల్ పవర్ ప్లాంట్‌ను కూడా తెచ్చారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : ఈ రోజు ముఖ్యమంత్రి గారు సీనియర్ శాసనసభ్యులు శ్రీ చనుమోలు వెంకట్రావు గారు, కోడుమూరు శాసనసభ్యులు శ్రీ శిఖామణి గార్ల మృతిచెందిన సందర్భంగా ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాలను పూర్తిగా సమర్థిస్తున్నాను. చనుమోలు వెంకట్రావు గారు మా జిల్లాకు సంబంధించిన వ్యక్తిగా, మా కుటుంబానికి సన్నిహిత వ్యక్తిగా, మా తండ్రి గారికి అత్యంత సన్నిహితుడుగా వుండేవారు. ఆయన చనిపోవడం మా కుటుంబానికి కూడా తీరని లోటు. నిరాడంబరుడు, నిగర్వి, వివాదరహితుడుగా వుండే శ్రీ చనుమోలు వెంకట్రావు గారు 1967వ సంవత్సరంలో అతి వెనుకబడ్డ ప్రాంతముగా వున్న మైలవరం నియోజక వర్గం నుండి ఆయన ప్రాతినిధ్యం వహించారు. 1967వ సంవత్సరం నుండి ప్రాతినిధ్యం వహించిన ఆయన 1973వ సంవత్సరం నుండి జలగం వెంగళరావు గారి క్యాబినెట్‌లో రోడ్లు భవనాల శాఖా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత, ఆ నియోజక వర్గం రూపురేఖలు పూర్తిగా మార్చివేశారని మనవి చేస్తున్నాను. ఆ గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి వుండేది. వాగులు, వంకలు వున్నందున

కిందికి దిగి నడిచి వెళ్లవలసిన పరిస్థితి వున్నా వాటినన్నిటినీ పూర్తిగా 1975వ సంవత్సరంలోనే, ఆయన శాసనసభ్యుడు అయిన మొట్టమొదటి టైంలోనే మొత్తం అన్నింటికి కూడా బ్రిడ్జిస్ కట్టించి మొత్తం అంతా కూడా రహదారుల సౌకర్యం ఆనాడు ఏర్పాటు చేయించారు. ఇందాక ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా విటిపియస్, ఏదైతే ఈ రోజున ప్రపంచములోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా వున్న విటిపియస్ ప్రాజెక్టు కానివ్వండి, వ్యాగన్ వర్క్ షాపు కానివ్వండి, లేకపోతే రైతులతో ఆ రోజున భాగస్వామ్యంగా ఏర్పాటు చేయించిన హెవీ మెషినరీ ఇంజనీరింగ్ సంస్థ కానివ్వండి ఇవన్నీ కూడా ఆ ప్రాంతములో నెలకొల్పి ఆ ప్రాంతం యొక్క అభివృద్ధికి పూర్తిగా పని చేసిన వ్యక్తిగా ఆయన పేరు గడించారు. ఆయన వుండే ప్రాంతములో మ్యాంగో గార్డెన్స్ ఎక్కువగా వుండడం మూలంగా మ్యాంగోలను ఎక్స్‌పోర్టు చేయించాలని మొట్టమొదట ప్రయత్నం చేసి, ఈ రాష్ట్రం నుండి మ్యాంగోలను ఎక్స్‌పోర్టు చేయించిన వ్యక్తిగా చనుమోలు వెంకట్రావు గారిని చెప్పవచ్చు. అటువంటి చనుమోలు వెంకట్రావు గారు ఈ రోజున లేకపోవడం దురదృష్టకరం . ప్రత్యేకంగా కృష్ణా జిల్లా మెట్ట ప్రాంతానికి నాగార్జున సాగర్ నీటిని తీసుకువచ్చి మెట్ట ప్రాంతములో ఈ రోజున వరి వ్యవసాయానికి అనుగుణంగా ఆ ఏరియాలన్నీ కూడా మార్చివేసిన వ్యక్తిగా చనుమోలు వెంకట్రావు గారు రోడ్లు, భవనాల శాఖామంత్రిగా, అగ్రికల్చర్ మినిష్టర్‌గా, మేజర్ ఇరిగేషన్ మినిష్టరుగా ఆయన విశేషమైన కృషి చేసి ప్రత్యేకంగా మా జిల్లాలో అన్ని ప్రాంతాలను పూర్తిగా అభివృద్ధి చేసి న వ్యక్తి ఈ రోజున లేకపోవడం చాలా బాధాకరమైన విషయం. చనుమోలు వెంకట్రావు గారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని కూడా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం.ఏ. గఫూర్(కర్నూలు) : అధ్యక్షా, రాజకీయాలలో నీతివంతమైన రాజకీయాలకు కట్టుబడి వుండి, ప్రజా జీవితంలో ప్రజల యొక్క గొప్ప అభిమానాన్ని సంపాదించుకున్న ఇద్దరు సీనియర్ శాసనసభ్యులు ఈ మధ్య కాలంలో చనిపోవడం బాధాకరమైన విషయం. పెద్దలు శ్రీ చనుమోలు వెంకట్రావు గారు నాకు సన్నిహితంగా పరిచయం కాకపోయినా ఆయన ఓపికతో ఈ సభలో కూర్చొని జరుగుతున్నటువంటి విషయాలన్నింటినీ గమనిస్తూ వుండేటటువంటి వాడు. పెద్ద వ్యక్తిగా మిగతా వాళ్లను ఎంకరేజ్ చేసే పద్ధతిలో వుండేవారు. ఆయన ఈ మధ్యనే చనిపోయారు. ముఖ్యంగా మా జిల్లాకు సంబంధించినంతవరకూ పెద్దలు శిఖామణి గారు నాకు చాలా సన్నిహితమైనటువంటి సంబంధాలు వుండేటటువంటి వ్యక్తి. ఒక పెద్దన్నగా రాజకీయాలలో మా అందరికీ కూడా చాలా ధైర్యాన్ని ఇచ్చేటటువంటి వాడు. ఒక దళిత కుటుంబం నుండి వచ్చాడు. నాలుగు సార్లు ఎం.ఎల్.ఏగా ఎన్నికైనటువంటి వారు. ఒకసారి ఎం.ఎల్.ఏ అయితేనే గ్రామాలను వదిలిపెట్టి టౌన్‌లకు పోతున్నారు. ఆయన గ్రామం కర్నూలు పట్టణానికి సమీపంలో వుంటుంది గానీ ఎప్పుడూ గ్రామం వదిలిపెట్టలేదు. ఆ దళిత పేటలోనే చివరి వరకూ వున్నాడు. అంతేగాకుండా పెద్దలు శిఖామణి గారు ఆత్మగౌరవానికి ప్రతీక. ఆత్మాభిమానం, ఆత్మగౌరవం నిలబెట్టుకోవడంలో ఆయనకు ఆయనే సాటి. దళితుల హక్కులు కాపాడడంలో గానీ, దళితుల యొక్క హక్కులను కాపాడడంలో గానీ జిల్లాలలో ఎవరైనా ఆయనను స్ఫూర్తిగా తీసుకోవలసిందే. అటువంటి గొప్ప పోరాటయోధుడు. మరీ ముఖ్యమైనటువంటి లక్షణం పెద్దలు శిఖామణి గారిలో వున్నదేమిటంటే ఈ వయస్సులో ఆరోగ్యం బాగాలేదని తెలిసినప్పటికీ ఏ రోజూ ఇంటిదగ్గర వుండేవారు కాదు. తన నియోజక వర్గంలో గ్రామ, గ్రామానికి పోయి చివరి రోజున ఇక్కడకు ఆరోగ్యం బాగాలేకపోయినా, వచ్చే రోజున కూడా ఆరోగ్య శ్రీ కార్డుల పంపకంలో పాల్గొని వచ్చాడు. ఆ రకంగా తన జీవితం ప్రజలకు అంకితం చేసి ప్రజల యొక్క మన్ననలు పొందడంలో గానీ, ప్రజలకు సేవలు చేయడంలో గానీ ఒక ఆదర్శ వ్యక్తిగా నిలబడ్డాడు. నేను చాలా సందర్భాలలో కలిసినప్పుడు చెప్పేవాడిని. అన్నా, వయసు కొంచెం ఎక్కువ అవుతుంది, ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోమని అంటే ఇంకా ఇంత సేవ చేసిన తరువాత ఇంకా

జాగ్రత్తలు ఏమి వున్నాయి, వీటిలోనే వెళ్లిపోతే తృప్తి నాకు అని చెప్పేవాడు. ఆ రకంగా ఒక శాసనసభ్యుడుగా చనిపోయాడు అంటే చాలా బాధాకరమైన సంఘటన అయినప్పటికీ తప్పదు. అందుకని మేము సిపిఐ(యం) పార్టీ తరఫున ఆయన మృతి పట్ల, అలాగే శ్రీ చనుమోలు వెంకట్రావు గారి మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాము. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీమతి కె. సుజాతమ్మ (ధోన్): అధ్యక్షా, శిఖామణి గారు ఎంతో పెద్ద మనిషి. ఆయన కోట్ల కుటుంబానికి అత్యంత సన్నిహితుడు. కర్నూలు జిల్లా రాజకీయాలలో కురువృద్ధుడు. ఈయన ఇరవై సంవత్సరాలుగా సర్పంచ్‌గా వుండి, అదే విధంగా నాలుగు సార్లు ఎంఎల్ఏగా వున్న వ్యక్తి. అందరికీ కూడా సన్నిహితంగా వుండి ప్రజల మన్ననలను అందుకున్న వ్యక్తి. అదే విధంగా పేద, బడుగు, బలహీన వర్గాల వారికి ఎనలేని సేవ చేసినటువంటి వ్యక్తి.
ఉ. 11.50

సుంకేశుల ప్రాజెక్టుకు విజయభాస్కర రెడ్డి గారి పేరు పెట్టాలని ఆయన పంతం నెగ్గించుకున్నారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. నియోజకవర్గ ప్రజలకు, కర్నూలు జిల్లా ప్రజలకు ఆయన ఎన్నో సేవలు చేశారు. ఆ వ్యక్తిని గురించి చెప్పాలంటే చాలా విషయాలు ఉన్నాయి. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబసభ్యులకు భగవంతుడు మనశ్శాంతిని కలిగించాలని కోరుతున్నాను. అదే విధంగా కృష్ణా జిల్లాకు సంబంధించిన వ్యక్తి, పెద్ద మనిషి శ్రీ చనుమోలు వెంకట్రావు గారు నాకు తెలిసినంతవరకూ వివాదరహితుడిగా ఉండేవారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా మలచుకొని పోరాడి అందరినీ ఆకట్టుకొన్న వ్యక్తి. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. ఆయన కుటుంబానికి సంతాపం తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మర్రి శశిధర్‌రెడ్డి(సనత్‌నగర్) : అధ్యక్షా, ఈరోజు ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని పూర్తిగా సమర్థిస్తున్నాను. 1994 సంవత్సరం ఎన్నికలలో రాష్ట్రంలో కేవలం 26 మంది మాత్రమే కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నుకోబడ్డారు. వారిలో శిఖామణి గారు ఒకరు. ఆ రోజులలో ఎంతో ధైర్యంగా అన్ని విషయాలలో ఆయన ముందుకు వెళ్లిన సంగతి మనకు తెలుసు. ఆయన సర్పంచ్‌గా కూడా పనిచేశారు. ఆయన నాలుగు సార్లు శాసనసభ్యునిగా ఎన్నిక కావడం జరిగింది. ప్రజలు ఆయనకు ఏ విధమైన చోటు ఇచ్చారో మనకు దీని వల్ల అర్థం అవుతోంది. వారి మరణం పట్ల ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను. అదే విధంగా సీనియర్ శాసనసభ్యులు శ్రీ చనుమోలు వెంకట్రావు గారు చాలా కాలం నుండీ రాజకీయాలలో ఉన్నారు. ఆయన కూడా సర్పంచ్ స్థాయి నుండి పైకి వచ్చారు. ఆయన అయిదు సార్లు శాసనసభ్యునిగా ఎన్నుకోబడ్డారు. వారు కేవలం కృష్ణా జిల్లాకే కాకుండా యావత్ రాష్ట్రానికి ఎంతో సేవ చేశారు. ప్రత్యేకంగా, రెండు సంవత్సరాల క్రితం, నేను జాతీయ విపత్తుల అథారిటీ సభ్యునిగా ఉన్నప్పుడు కృష్ణా జిల్లా పర్యటనకు వెళ్లినప్పుడు వారు నాతో చెప్పిన విషయాన్ని గుర్తుచేసుకుంటున్నాను. వారి గ్రామానికి వెళ్లినటువంటి సందర్భంలో అక్కడ త్రవ్వినటువంటి పోలవరం కాలువను చూపించి, పోలవరం ప్రాజెక్ట్ నీళ్లు ఇక్కడకు వస్తాయని చెప్పి చాలా సంతోషపడ్డారు. అక్కడున్నటువంటి వెలగలేరు రెగ్యులేటర్‌కి నేను, నాతోబాటు శ్రీ చనుమోలు వెంకట్రావు గారు కూడా వచ్చారు. బుడమేరు ద్వారా కృష్ణా జిల్లాలోని విజయవాడ పరిసర ప్రాంతాలలో వరదలు ఏ విధంగా వస్తాయి అని ప్రత్యేకంగా చూపించిన సందర్భంలో, తగు చర్యలు తీసుకోవాలని, వరల్డ్ బ్యాంక్ నుండి తీసుకొనే సైక్లోన్

ప్రాజెక్టులో దీనిని భాగంగా పెట్టాలని నేను సూచన చేసినప్పుడు రాష్ట్రప్రభుత్వం దానిని వేరుగా తీసుకోవడానికి నిర్ణయించింది. అంతేకాకుండా, శ్రీ చనుమోలు వెంకట్రావు గారు ఆర్ అండ్ బి మినిస్టర్‌గా ఉన్న సమయంలో మిల్క్ ప్రాజెక్ట్ నుండి మైలవరంకి కావలసిన రోడ్డు వేయించడం జరిగిందని అక్కడి వారు చెప్పుకుంటున్నారు. అక్కడున్నటువంటి థర్మల్ పవర్ స్టేషన్‌ను తేవడానికి గతంలో ఆయన కృషి చేశారు. వెలగలేరు రిజర్వాయర్‌కు శ్రీ చనుమోలు వెంకట్రావు గారి పేరు పెడితే బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. శ్రీ చనుమోలు వెంకట్రావు గారు రాజకీయాలలో అరుదైన వ్యక్తి. ఆయన మరణం కేవలం కృష్ణా జిల్లాకే కాకుండా కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. ఆ ప్రాంతంలో విద్య బాగా పెరగాలని, ఎన్.ఆర్.ఐగా ఉన్నటువంటి బాల్‌రెడ్డి గారిని ప్రోత్సహించి అక్కడ ఇంజనీరింగ్ కాలేజీని ఏర్పాటుచెయ్యడానికి శ్రీ చనుమోలు వెంకట్రావు గారు శ్రద్ధ తీసుకున్నారు. సాగర్ నీటిని ఆ ప్రాంతానికి తీసుకురావడానికి ఆయన చాలా కృషి చేశారు. వారి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని, వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ దేవినేని రాజశేఖర్(కంకిపాడు) : అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఈరోజు ఇద్దరాత్మీయులైనటువంటి వారి గురించి మనం మాట్లాడుకుంటున్నాము. శ్రీ చనుమోలు వెంకట్రావు గారితోబాటు కొన్నాళ్లు మేము ఫాలో అయ్యాము. నాకు ఆయనతో ముప్పై, ముప్పై అయిదు సంవత్సరాల నుండి పరిచయం ఉంది. ఏనాడు కూడా పౌరుషంగా కృష్ణా జిల్లాలో ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఆయన ఆర్ అండ్ బి, ఇరిగేషన్, ఎగ్రికల్చర్ మినిస్టర్‌గా పనిచేసి కేవలం కృష్ణా జిల్లానే కాకుండా యావత్ రాష్ట్రాన్ని బాగుచేశారు. ఆయన వల్లే ఈ రోడ్స్ వచ్చాయని చాలా మంది చెప్పుకుంటారు. ఆ విధంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారు. ఆయన కృష్ణా జిల్లాకు వన్నె తెచ్చిన వ్యక్తి. ఆయన నా పక్కనే కూర్చునేవారు. మా కృష్ణా జిల్లాకి రాజకీయ గ్రంథాలయం అయినటువంటి వ్యక్తి ఆయన. ఈ టర్మ్‌లో నాకు తెలిసి, నా నియోజకవర్గం నుండి మైలవరం నియోజకవర్గానికి ఫ్లైఓవర్ కోసం సి.యం గారి దగ్గరకు మమ్మల్ని ఆయన వెంట తీసుకెళ్లారు. మీరు స్టేట్ గవర్నమెంట్ తరపున నో అబ్జక్షన్ సర్టిఫికేట్ ఇవ్వండి, సెంట్రల్ గవర్నమెంట్ నుండి నేను తెచ్చుకుంటాను అని మైలవరం ఫ్లైఓవర్‌కి నలభై కోట్ల రూపాయలు శాంక్షన్ చేయించిన వ్యక్తి శ్రీ చనుమోలు వెంకట్రావు గారు. మా ఏరియాకి బుడమేరు ముంపు ఎక్కువగా ఉంటుంది. దానిని మోడ్రనైజేషన్ చెయ్యాలని వారు అన్నారు. శశిధర్ రెడ్డి గారు చెప్పినట్లు మా జిల్లాలో బుడమేరు మాడ్రనైజేషన్‌కి కావలసిన బడ్జెట్ ఏ విధంగా పెట్టాలని ఆయన, ఈ శాసనసభలో ఉన్నన్ని రోజులూ ముఖ్యమంత్రి గారిని కలిసి బుడమేరు మాడ్రనైజేషన్‌కి యాక్సెప్టెన్స్ ఇప్పించారు. ఆ విధంగా మా జిల్లాను అభివృద్ధి పథం వైపు నడిపించారు. ఆయన మా మధ్య లేకపోవడం దురదృష్టకరమైన విషయం. మైలవరం ఫ్లైఓవర్‌కి ఆయన కష్టపడ్డారు కాబట్టి ఆయన పేరు పెట్టవలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. దానిని తప్పకుండా యాక్సెప్ట్ చేస్తారని అనుకుంటున్నాను.

అధ్యక్షా, శ్రీ యం. శిఖామణి గారితో నాకు సుదీర్ఘమైన పరిచయం ఉంది.
మ.12.00

1985లో ఆయనతోబాటు కలిసి పనిచేశాను. అదే విధంగా 1994లో కూడా ఆయనతోబాటు ఉన్నాను. ఇప్పుడు 2004లో కూడా ఆయనతో కలిసే ఉన్నాను. వారు హరిజన నాయకుడుగా దళితులకు మాత్రమే కాకుండా అందరినీ కలుపుకునివెళ్లే వ్యక్తి. వారు పంచాయతీ సర్పంచ్‌గా, పంచాయతీ సమితి

అధ్యక్షులుగా పనిచేసి తరువాత శాసనసభ సభ్యులుగా ఎదిగారు. ప్రస్తుతం వారిపురు శాసనసభలో మన మధ్య లేకపోవడం తీరని లోటు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ షేక్ నాజర్ వలి (విజయవాడ వెస్ట్): అధ్యక్షా, చనుమోలు వెంకటరావుగారు, శిఖామణిగారి మృతి పట్ల సంతాపాన్ని తెలుపుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను పూర్తిగా బలపరుస్తున్నాను. ముఖ్యంగా చనుమోలు వెంకటరావుగారు పేదప్రజలతోబాటు అన్ని వర్గాల ప్రజలతో ఎంతో వినయ విధేయతలతో మెలిగేవారు. వారు అయిదు పర్యాయాలు శాసనసభ్యులుగా ఎన్నికైనారు. అంతకు ముందు సర్పంచ్‌గా కూడా పనిచేశారంటే, వారికి ప్రజల హృదయాలలో ఎంత మంచి పేరు ఉందో, ప్రజా సమస్యలపట్ల ఎంత అవగాహన ఉందో అర్థం చేసుకోవాల్సిన అవసరముంది. వెలగలేరు దగ్గరున్న బుడమేరుకు డైవర్షన్ స్కీం ఏర్పాటుచేసి వరదనీటిని కృష్ణా నదిలోకి మళ్లించాలని, లేనిచో ప్రజలకు ఎక్కువ ఇబ్బంది కలుగుతుందని వెంకటరావు తెలియజేశారు. సైనవరం ఫై ఓవరును వారు సాధించారు. వెంకటరావుగారి పేరు జిల్లా స్థాయిలో చిరస్థాయిగా ఉండేట్లు చేయడానికి బుడమేరు డైవర్షన్ స్కీమ్‌ను అమలుచేయాలని కోరుతున్నాను. వారు అన్ని వర్గాల ప్రజలతో వినయ విధేయతలతో వ్యవహరించే వ్యక్తిగా చాలా మంది సభ్యులు కొనియాడుతున్నారు.

శిఖామణిగారు దళిత కుటుంబంలో జన్మించారు. వారు కూడా అనేక సమయాల్లో ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందంటే వారియొక్క గుణగణాలు ఎలాంటివో మనం అర్థం చేసుకోవాలి. అలాంటి ఇద్దరు వ్యక్తులను మనం ఎల్లవేళలా గుర్తుంచుకొని వారి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరముంది. వారు ప్రజలకు ఎలాంటి సేవలు చేశారో, వాటిని మనం గుర్తుంచుకొని వారి బాటలో నడవాలని కోరుకుంటూ, వారిపురికి భారత కమ్యూనిస్టు పార్టీ తరపున తీవ్ర సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి గౌరు చరిత (నందికొట్కూరు): అధ్యక్షా, రాజకీయ కురువృద్ధుడు, హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గుర్తింపు పొందిన శ్రీ శిఖామణిగారు ఇటీవల మృతిచెందారు. శ్రీ శిఖామణిగారు 1964వ సంవత్సరంలో రాజకీయ రంగ ప్రవేశం చేసి, నాలుగుసార్లు శాసనసభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది. అంతేగాక ఒకసారి కర్నూలు మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేశారు. 1985లో తెలుగుదేశం పార్టీ తరపున శాసనసభ్యులుగా గెలుపొంది, అనంతరం రాజకీయ పరిస్థితుల ప్రభావం వల్ల కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అయిన కోడుమూరు నియోజకవర్గంనుంచి మూడు సార్లు వరుసగా 1994, 1999, 2004లో శాసనసభ్యులుగా గెలుపొందడం జరిగింది. అంతే గాకుండా కర్నూలు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణంకోసం అహర్నిశలు కృషిచేశారు. కోడుమూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టం జరిగింది. అంతే కాకుండా శిఖామణిగారు తనవద్దకు వచ్చినవారికి పార్టీలకు అతీతంగా సేవలు చేశారు. వారెప్పుడూ అభివృద్ధికోసం పరితపించేవారు. కేసీ కెనాల్‌నుంచి త్రాగునీరుకోసం తనవంతు సహకారాన్ని అందిస్తూ, అవసరమైనపుడు అధికారులను నిలదీసేవారు. ఏ సమస్యమీదనైనా పట్టుబట్టి సాధించుకొనేవారు. అటువంటి మహోన్నతవ్యక్తి, దళితుల ఆశాజ్యోతి ఇపుడు మన మధ్య లేకపోవడం చాలా విచారకరం. అటువంటి రాజకీయ కురువృద్ధుడిని కోల్పోవడం మన రాష్ట్రానికి తీరని లోటు. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. అటువంటివారిని కోల్పోవడం చాలా దురదృష్టకరం . వారి కుటుంబానికి మరొకసారి నా సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని

ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ చనుమోలు వెంకటరావుగారు మృతి చెందడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. వారు కూడా యాభై సంవత్సరాల రాజకీయ జీవితంలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులుగా అయిదుసార్లు పనిచేశారు. అంతకు మునుపు గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. వారి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. చనుమోలు వెంకటరావుగారి మృతి పట్ల వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగజేయాలని భగవంతుని ప్రార్థిస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ (అవనిగడ్డ): అధ్యక్షా, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు చనుమోలు వెంకటరావుగారి మృతి పట్ల, శ్రీ శిఖామణిగారి మృతి పట్ల ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాలను బలపరుస్తున్నాను. శ్రీ చనుమోలు వెంకటరావుగారు నీతి, నిజాయితీలకు నిలువుటద్దంగా నిలిచిన మహోన్నత వ్యక్తి. వారు కృష్ణా జిల్లాకు చెందినవారు కావడంతో వారితో నాకు చిన్ననాటినుంచి అనుబంధం ఉంది. నేను జన్మించేనాటికి వారు గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైనారు. ఆ తరువాత శాసనసభ్యులుగా ఎన్నికై జలగం వెంగళరావుగారి మంత్రివర్గంలో కృష్ణా జిల్లానుంచి మా నాన్నగారైన మండలి వెంకట కృష్ణారావుగారు, చనుమోలు వెంకటరావుగారు శాసనసభకు ప్రాతినిధ్యం వహిస్తూ మంత్రులుగా పనిచేశారు. అందువలన వారితో నాకు చిన్ననాటినుంచి ఉన్న పరిచయంవల్ల వారు నాపై చూపిన వాత్సల్యాన్ని నేనెప్పుడూ మరచిపోలేను. ప్రత్యేకించి నేను రాజకీయాలలోని ప్రవేశించడానికి ప్రధాన కారకుల్లో వారు కూడా ఒకరు. వారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉంటూ నన్ను జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదరిగా తీసుకోవడం జరిగింది. ఆ తరువాత వారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవినుంచి దిగిపోయిన తరువాత నేను వారి స్థానంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష స్థానాన్ని అధిష్టించాను. తరువాత, వారితోబాటు నేను ఇదే శాసనసభలో సభ్యునిగా కూర్చొనే అవకాశం నాకు కలగడం జీవితంలో ఒక అదృష్టంగా నేను భావిస్తున్నాను. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేయాలి. చనుమోలు వెంకటరావుగారు 2004లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేయాలని అనుకోలేదు. అప్పుడు జిల్లా అధ్యక్షులుగా ఉన్న నేను అప్పటి కాంగ్రెస్ శాసనసభా పక్ష నాయకులు డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారికి, అప్పటి పీసీసీ అధ్యక్షులు శ్రీ డి .శ్రీనివాస్‌గారికి చనుమోలు వెంకటరావుగారిని మైలవరం నియోజకవర్గంనుంచి నిలబెడితే బాగుంటుందని చెప్పడంతో వారు ముందు మాట్లాడినపుడు పోటీ చేయడానికి అంగీకరించలేదు. కానీ ఆ తరువాత రాజశేఖరరెడ్డిగారు బలవంతం చేయడంతో వారు పోటీ చేయడం జరిగింది. వారు కోరుకోకుండానే శాసనసభ్యులైన పరిస్థితి. దానితో ఆ మహానాయకునితో ఇదే శాసనసభలో కలసి కూర్చొనే అదృష్టం, అవకాశం కలిగింది. శాసనసభ్యులుగా ఎన్నికైన తర్వాత సభలో జరుగుతున్న విషయాలపై వారు బాధపడుతుండేవారు. ఇటీవల శాసనసభలో జరుగుతున్న పరిణామాలను ఆయన జీర్ణించుకోలేని పరిస్థితి ఉంది. అలాంటి వ్యక్తులు రాజకీయాల్లో చాలా అరుదుగా ఉంటారు. ఆయన నిరంతరం అభివృద్ధి గురించి ఆలోచించడమే తప్ప వారికి మరో ఆలోచన లేదు.

నేను మంత్రిపదవిలోకి వచ్చిన తరువాత ప్రతి రోజూ వారు నాతో మాట్లాడుతుండేవారు. జిల్లాలోని ఏదో ఒక సమస్యగురించి వారు నా దృష్టికి తీసుకరావడం, ఏ విధంగా చేస్తే బాగుంటుందో సలహాలు ఇవ్వడం, ప్రత్యేకించి జిల్లా అభివృద్ధి గురించి ఎంతో దోహదపడిన మహోన్నత వ్యక్తి శ్రీ చనుమోలు వెంకటరావుగారు. వెంగళరావుగారి మంత్రివర్గంలో మంత్రిగా ఉంటూ ఇబ్రహీంపట్నంలో థర్మల్ పవర్ స్టేషన్ స్థాపనలో గానీ,

పరిశ్రమల స్థాపనలోగానీ అనగా హెవీ మెషినరీ ప్రాజెక్టు, వ్యాగన్ వర్క్‌షాప్‌లు నెలకొల్పడంలో వారు ప్రధాన పాత్ర వహించారు. పశ్చిమ కృష్ణాకు సాగర్ జలాలు తీసుకరావడానికి ప్రధాన కారకులు శ్రీ చనుమోలు వెంకటరావుగారు. వారికి ముఖ్యమంత్రిగారిపై అత్యంత అభిమానం ఉంది. ముఖ్యమంత్రిగారు చేస్తున్న కార్యక్రమాలను చూసి ఆయన ఎప్పుడూ పులకితుడయ్యేవారు. వారు ఎంతో మంది ముఖ్యమంత్రులతో పనిచేసినా, రాజశేఖరరెడ్డిగారు ఇన్ని మహోన్నత కార్యక్రమాలు చేస్తారని ఊహించలేదని చెప్పేవారు. ప్రత్యేకంగా బుడమేరు ఆధునికీకరణగురించి ఆయన ఎన్నో కలలు కనేవారు. ఇందాక మిత్రులు శశిధర్‌రెడ్డిగారు కూడా చెప్పారు. పోలవరం కాలువ వారి గ్రామం మీదుగా వెళుతున్నప్పుడు ముందుగా నిర్ణయించిన అలైన్‌మెంట్ ప్రకారం చేపడితే వెలగలేరు గ్రామం ముంపుకు గురవుతుందని, అందుకోసం ఆయన తన సొంత భూమిని నలభై ఎకరాలు కొత్త అలైన్‌మెంట్‌కు ఇచ్చి, ముఖ్యమంత్రిగారికి చెప్పి ఆ గ్రామాన్ని పరిరక్షించిన మహోన్నత వ్యక్తి.
మ. 12.10

తన సొంత ఆస్థిని కూడా త్యజించిన మహనీయుడు. ఆయన ఇవాళ లేకపోవడం మనందరికీ తీరని లోటు, ప్రత్యేకించి మా జిల్లా రైతాంగానికి. ఎందుకంటే డ్రైనేజీ విషయానికి సంబంధించి, అలాగే పశ్చిమ కృష్ణా జిల్లా రైతాంగానికి చెందిన ఈతి బాధలకి సంబంధించిన విషయాలలో వారికున్న అవగాహన మా జిల్లాలో మరెవరికీ లేదని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఆయన చివరలో రాజశేఖర్‌రెడ్డి గారితో చెప్పి రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి పూనుకోవడం, ఆయన అడిగిందే తడువుగా ముఖ్యమంత్రి గారు ఆమోదించడం, ఇవాళ దానికి చనుమోలు వెంకట్రావు గారి పేరు పెట్టాలని శ్రీ మర్రి శశిధర్‌రెడ్డి గారు, దేవినేని నెహ్రూ గారు సూచించారు. వారి సూచనను నేను బలపరుస్తూ మా జిల్లాలో మరికొన్ని పథకాలకి చనుమోలు వెంకట్రావు గారి పేరు పెట్టి ఆయన జిల్లాకి చేసిన సేవలని శాశ్వతంగా నిలబెట్టడానికి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. వారి యొక్క విగ్రహాన్ని ఇబ్రహీంపట్నంలో నెలకొల్పుతున్నాం. దానిని ఇటీవల ముఖ్యమంత్రి గారు ఆవిష్కరించవలసి ఉండగా, భారీ వర్షం కారణంగా ఆ కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగింది. దానిని త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని సభాముఖంగా తెలియజేస్తున్నాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాడ సానుభూతిని తెలియజేస్తున్నాను.

దళితుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలచిన వ్యక్తి శిఖామణి గారు. ఆయన సౌమ్యుడే కాదు, పోరాట యోధుడు కూడా. వారు మన మధ్య లేకపోవడం చాలా దురదృష్టకర విషయం. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

SRI KOMIREDDY RAMULU: Hon'ble Speaker, I wish to support the motion moved by the Leader of the House Dr. Y. S. Rajasekhar Reddy to condone the untimely deaths of Sri Chanamolu Venkata Rao as well as Sri M. Sikhamani.

Sri M. Sikhamani happened to be the Dalit Leader and he was resourceful and the inspiration for all the weaker sections. As suggested by Mr. Mareppa, he seems to have got sanctioned Rs. 100.00 crores for lift irrigation. Let the Government name after him for that Lift Irrigation Project.

The other Senior Member Sri Chanamolu Venkata Rao also died. Though I am quite new here. I happened to represent him in an election petition in the High Court in those days. I know him since then. He happened to be very very sincere and humble.

I offer my deep condolences to the members of the bereaved families.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, సభా నాయకులు ప్రవేశ పెట్టిన రెండు సంతాప తీర్మానాలను నేను బలపరుస్తున్నాను. ఇద్దరికీ వయస్సులో కొంచెం వ్యత్యాసం ఉన్నప్పటికీ కూడా ఒకరు నాలుగు పర్యాయాలు శాసన సభ సభ్యులుగా పని చేశారు. చనుమోలు వెంకట్రావు గారు ఐదు మార్లు ఎన్నిక కావడమే కాకుండా వెంగళ్రావు గారి మంత్రి వర్గంతో ప్రారంభించి అనేక మంత్రి వర్గాలలో పని చేశారు. శిఖామణి గారు మామూలుగా శాసనసభ కార్యక్రమాలు జరిగేటప్పుడు, బయటకు వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు కూడా ఒక నిముషం ఆగి మాట్లాడి వెళ్లేవారు. కర్నూలు జిల్లాలో స్వర్గీయ కోట్ల విజయభాస్కరరెడ్డి గారి నేతృత్వంలో వారు చాలా చురుకైనటువంటి పాత్ర నిర్వహించారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలకి వారి మద్దతు, తోడ్పాటు అందివ్వడమే కాకుండా ఆ కార్యక్రమాలు విజయవంతం కావడానికి ఆయన పాత్ర ఎంతో ప్రముఖంగా ఉండేది. ఆయన కాంగ్రెస్ పార్టీలో పాత తరానికి చెందిన ఒక గట్టి నాయకుడు. అటువంటి శిఖామణి గారి మరణంతో కాంగ్రెస్ పార్టీలో గొప్ప వెలతి ఏర్పడింది.

ఇక చనుమోలు వెంకట్రావు గారి గురించి మిత్రులు అనేక కోణాల నుంచి మాట్లాడారు. అందరూ చెప్పిన మాటలతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఆయనతో నాకు చాలా దగ్గర సంబంధం ఉండేది. విలువలకు నిలువుటద్దంగా ఉండేవారు వెంకట్రావు గారు. ఇటీవల కాలంలో మనం చూస్తున్నాం, సమాజంలో విలువలు బాగా పడిపోతున్నాయి. ప్రత్యేకించి రాజకీయ నాయకులలో విలువలు తగ్గిపోతున్నాయనే ఆందోళన కూడా ఉంది. వెంకట్రావు గారి లాంటి పెద్ద మనిషిని చూస్తే లేదు విలువలు ఇంకా జాగ్రత్తగానే ఉన్నాయనిపిస్తుంది. వారు ఆర్ అండ్ బి మినిస్టర్‌గా వెంగళ్రావు గారి ప్రభుత్వంలో పనిచేసినప్పుడు ఖమ్మం జిల్లాలో బహుముఖంగా రోడ్ల విస్తరణా కార్యక్రమాన్ని చేపట్టారు. ఇప్పటికీ వారు వేసిన రోడ్లే ఇవన్నీ అని అక్కడి ప్రజలు చెబుతూ ఉంటారు. అలాగే చనుమోలు వెంకట్రావు గారు కేవలం మైలవరానికే కాకుండా పశ్చిమ కృష్ణా జిల్లాలో అనేకమైన నూతన రోడ్ల నిర్మాణం కోసం పంచాయతీ రోడ్ల నిర్మాణాలని ఆర్ అండ్ బీ క్రిందకి వెంకట్రావు గారు చాలా ఇష్టంగా తీసుకొనేవారు. దరిమిలా కొన్ని ఇబ్బందులు వచ్చేవి ఇలా తీసుకుంటే డబ్బులు ఎక్కడ నుండి వస్తాయని. కానీ వెంకట్రావు గారు చాలా ఉదారంగా పంచాయతీ రాజ్ రోడ్లని ఆర్ అండ్ బి క్రిందకు తీసుకొని నిధులను కన్వర్టు చేసి ఆర్ అండ్ బి శాఖను చాలా సమర్ధవంతంగా నిర్వహించారు. అలాగే వ్యవసాయం పట్ల అవగాహన కలిగినటువంటి పెద్దలు. తాను స్వతహాగా రైతు. వ్యవసాయ మెళకువలు తెలిసిన వారు. రైతుకు కావలసిన అవసరాలు బాగా తెలిసిన వారు. అలాగే ఎక్కడ పని చేసినా మచ్చలేనటువంటి నాయకుడు ఆయన.

కృష్ణా జిల్లాలో చనుమోలు వెంకట్రావు గారు, పిన్నమనేని కోటేశ్వరరావు గారు ఎక్కడ చూసినా కనిపిస్తూ అపూర్వ సహోదరులుగా ఉండే వారు. కోటేశ్వరరావు గారి కుడి భుజం పోయిందా అనే భావన ఈనాడు వారికి కలుగుతూ ఉండవచ్చు. అంతే కాకుండా వెంకట్రావు గారితో పరిచయమున్న సామాన్యులకి నాలాంటి వారందరికీ కూడా ఇది ఒక పెద్ద వెలితి, నష్టంగా భావిస్తున్నాను. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి కోస్తా తీరంలో చనుమోలు వెంకట్రావు గారి మరణం వల్ల ఏర్పడినటువంటి ఖాళీ భర్తీ చేసుకోవడానికి గట్టి ప్రయత్నం చేసుకోవలసిన అవసరం ఉంది. ఇరువురు గొప్ప నాయకులని కోల్పోయి సభ కొంత వెలతిగా కనబడుతోంది. ఇద్దరూ ఆజానుబాహులు, స్ఫూరద్రూపులుగా ఉండేవారు. వారు లేని లోటు మనకు స్పష్టంగా కనిపిస్తోంది. వారి కుటుంబాలకు ఈ నష్టాన్ని భరించే శక్తిని ప్రసాదించాలని అలాగే మృత జీవులకు శాశ్వతమైన శాంతిని ప్రసాదించాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నాను.

MR. SPEAKER: Now I will place both the condolence motions on record.

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Chanamolu Venkata Rao, Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri Chanamolu Venkata Rao was born in 1932. He represented Mylavaram Constituency, Krishna district during 1967-72, 1972-78, 1978-83, 1983-85 and again from 2004. He was Minister for Roads & Buildings in the Cabinet of Sri Jalagam Vengal Rao during 1974-78 and Minister for Agriculture in the Cabinet of Sri T. Anjaiah during 1981-82 and also in the Cabinet of Sri Bhavanam Venkatram during 1982 and again Minister for Irrigation in the Cabinet of Sri Kotla Vijaya Bhaskar Reddy in 1982. Later, he served as Vice Chairman, State Council for Agriculture in the rank of Cabinet Minister during the tenure of Sri Kotla Vijaya Bhaskar Reddy in 1994. He gained popularity as an ideal politician during his 47 years long political career.

He strove hard for the development of his Constituency.

Sri Chanamolu Venkata Rao expired on 08th July, 2008 in Hyderabad.

మ. 12.20

“This House places on record its deep sense of sorrow at the demise of Sri M.Sikhamani, Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.”

Sri M.Sikhamani was born in 1941 at Munagalapadu Village in Kurnool District. He represented Kodumuru Reserved Assembly Constituency during the years 1985, 1994, 1999 and again from 2004. He strived hard for the upliftment of downtrodden people and weaker section communities.

Sri M.Sikhamani expired on 26th July, 2008.

Let us observe two minutes of silence as a mark of respect to the departed souls.

(Then the House observed two minutes silence nem con).

As a mark of respect to the departed souls, the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, the 26th August, 2008.

(Then the House adjourned at 12.22 p.m. to meet again at 8.30 a.m. on Tuesday, the 26th August, 2008.)